మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 29 మార్చి 2024 పేజీలు 8

## ఎమ్మెల్సీ ఉపఎన్నిక

# పోలింగ్ ప్రశాంతం

- కొడంగల్‌లో ఓటేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు కూడా

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్ :** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసనమండలి ఉప ఎన్నిక గురువారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 10 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా ఓటర్లయిన స్థానిక సంస్థల ప్రజప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్‌లు, కౌన్సిలర్స్, జడ్పీటీసిలు, ఎంపిపిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉప ఎన్నిక సందర్భంగా కొడంగల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓటు వేశారు. అదేవిధంగా ఆయా నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ ఛైర్మన్‌లు, ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు పోటాపోటిగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఉదయం 8 గం॥లకు నుండి ప్రారంభమైన ఎన్నికల పోలింగ్ సాయంత్రం 4 వరకు కొనసాగింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 1439 మంది ఓటర్లు ఉండగా నారాయణపేట, నాగర్‌కర్నూల్‌కు చెందిన ఇద్దరు ఓటర్లు వివిధ కారణాల వల్ల ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. దీంతో 99.86 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల రికార్డులు తెలిపారు. 10 కేంద్రాలలో ఇటు కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు తమ తమ ఓటర్లను పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లి ఓట్లు వేసే విధంగా చూశారు. ఇది ఇలా ఉండగా ఓటింగ్ సరళిని బట్టి గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న

మిగతా 2లో







- ఉపాధి హామీ పనుల్లో అంతు లేని అవినీతి
- సీనియర్ మేట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లే సూత్రదారులు?
- సహకరిస్తున్న మండల అధికారులు, ప్రభుత్వ ఖజానాకు తీరని గండి
- ఎటు తేలని పామిరెడ్డిపల్లి ఉపాధి హామీ అవినీతి వ్యవహారం
- మస్టర్లు వేస్తాం... మద్యం ఇవ్వండి
- మద్యం , బెల్ట్ షాప్ యజమానులకు మస్టర్లు



# ఉపాధి సొమ్మును ఊడ్చేస్తున్నారు..

**వే**సవిలో పనులు లేని సమయంలో కూలీలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీ పథకం కొందరు అక్రమార్కులకు ఆదాయ వనరుగా మారింది. కర్షకుల చెమట చుక్కల్లో తడిసిన కాసులకు కక్కుర్తి పడిన కొందరు అధికారుల ధనదాహానికి ఉపాధి రూపు మారిపోతుంది. రైతన్న కష్టాన్ని వాటాలు వేసుకుని మరి పంచుకుంటున్న కొందరు సిబ్బంది, అక్రమార్జన పడగలెత్తుతుంది. దీంతో ఉపాధి హామీ పథకం లక్ష్యం నీరుగారి అక్రమార్కుల గుప్పిట్లో చేరిపోయింది.

– పెద్దమందడి, మేజర్‌న్యూస్

పేదలకు ఉపాధి పనులు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం అక్రమార్కులకు ఉపాధి వనరుగా మారింది. అందరూ అని చెప్పకపోయిన మెజార్టీ ఫీల్డ్ అసిస్టెంట్లు, కొందరు టెక్నికల్ అసిస్టెంట్లు, అధికారులు కలిసి ఉపాధి పేరు తో లక్షల రూపాయల అవినీతికి పాల్పడుతు న్నారనే ఆరోపణలు ఉన్నాయి. పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ఉపాధి హామీ పథకం అవినీతి బాగోతమే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. గ్రామంలో పనులు చేస్తున్న ఉపాధి కూలీల

మిగతా 2లో

# అక్రమ వెంచర్లకు అడ్డా కల్వకుర్తి గడ్డ..!



- యదేచ్ఛగా వెంచర్ ఏర్పాటు
- విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న రియల్ వ్యాపారులు
- కొనుగోలు చేసి మోసపోతున్న ప్రజలు
- తమకేమీ పట్టనట్టుగా అధికారులకు తీరు
- సాకులు చెబుతూ తప్పించుకుంటున్న వైనం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** హైదరాబాద్ కు అతి దగ్గర సమీపంలో ఉన్న కల్వకుర్తి రియల్ వ్యాపారులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరిజిల్లుతుంది. ఇది అదునుగా భావించిన రియల్ వ్యాపారులు గత ప్రభుత్వంలో అక్రమ వెంచర్లకు తెర లేపారు, అక్రమ వెంచర్లకు అడ్డా కల్వకుర్తి గడ్డ అన్న చందంగా ఎదేచ్ఛగా వెంచర్లు ఏర్పాటు చేస్తూ విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు, కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసపోతున్న విషయం తెలిసిందే, కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 736/ 2బి, 736/4, లో అక్రమ వెంచర్ ఏర్పాటు చేశారని గతంలో మున్సిపల్ అధికారులు ప్లాట్ల రాళ్లు తొలగించడం జరిగింది, తొలగించిన ప్లాట్ల రాలను మళ్లీ పాతి విక్రయించారు, అదేవిధంగా 54/ యు లో జీపి కి ఇవ్వాల్సిన 1400 గజాల భూమిని ఓ కౌన్సిలర్ భర్త ఆక్రమించుకొని విక్రయించారని ఆరోపణలు ఉన్నాయి, అదేవిధంగా మండల పరిధిలోని కురుమిద్ద శివారులో గల సింగపూర్ సర్వేనెంబర్ 33, 34, 35, 36, 37 లో వంద ఎకరాల్లో ఏర్పాటుచేసిన వెంచర్ లో అప్పటి అధికారులు, కొందరి నేతల అండదండలతో అక్రమాలకు పాల్పడి సొమ్ము చేసుకున్నారు, ఈ వెంచర్ లో పెద్ద మొత్తంలో అక్రమాలు జరిగాయని పట్టణంలో కోడై కుస్తున్న విషయం తెలిసిందే, అప్పటి మాజీ ప్రజా ప్రతినిధులకు సన్నిహితం ఉన్నవారికి మూడు నాలుగు ప్లాట్లు బినామీలుగా రిజిస్ట్రేషన్ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, జీపి కి ఇవ్వాల్సిన 10% భూమిని కూడా దొరకకుండా అందిన కాడికి దండుకున్నారు, ఇప్పటివరకు సంబంధిత శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది, జిపికి ఇవ్వాల్సిన భూమి కూడా అక్కడ ఉందా లేదా తేల్చలేని స్థితిలో అధికారులు ఉండడం గమనార్హం, అదేవిధంగా కురుమిద్ద శివారులో గల 25, 26, 27 సర్వే నెంబర్ లో ఏర్పాటుచేసిన 30 ఎకరాల వెంచర్ కూడా అక్రమ

మిగతా 2లో

ఈ విషయంపై ఎంపీ ఓ దేవేందర్‌ను చరవానిలో వివరణ అడగగా అక్రమ వెంచర్లని తమ దృష్టికి వస్తే ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీ ఓ దేవేందర్ వెల్లడించారు, తాండ్ర శివారులో గల సింగపూర్ కాలనీ సిక్స్ తమ దృష్టికి వచ్చిందని సదరు వెంచర్ యజమానికి పంచాయతీ కార్యదర్శి ద్వారా నోటీసులు పంపినట్లు తెలిపారు, సదర్ వెంచర్ యజమాని రెండు రోజుల్లో వెంచర్ కు సంబంధించిన పూర్తి సమాచారం ఇస్తానని, నోటీసులు తీసుకోలేదని వివరించారు, అదేవిధంగా కురుమిద్ద శివారులో గల సింగపూర్ వెంచర్లు కూడా తమ దృష్టికి వచ్చాయని వెంచర్లను పర్యవేక్షించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, కల్వకుర్తి మండల పరిధిలో ఉన్న వెంచర్ లు అక్రమ వెంచర్లు అని తెలిస్తే చర్యలు తప్పవని ఎంపీ ఓ దేవేందర్ హెచ్చరించారు.

## అక్రమ వెంచర్లకు అడ్డా కల్వకుర్తి గడ్డ..!

(మొదటిపేజీ తరువాయి)

వెంచరే అని తెలిసింది, గతంలో అధికారులు ఒకటి రెండుసార్లు ప్లాట్ల రాళ్లను తొలగించిన విషయం కూడా తెలిసిందే, అక్రమాలు చేసే రియల్ వ్యాపారులు మమ్మల్ని ఎవరు ఏం చేస్తారు లే అన్న ధీమాతో తొలగించిన రాళ్ళను మళ్ళీ పాతి స్కీం ద్వారా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు, అక్కడ ప్లాట్లు కొన్న కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్ కావన్న విషయం తెలియక మోసపోతున్నారు, ఆ వెంచర్ లో కొన్న కొందరు కొనుగోలుదారులు మా డబ్బులు మాకు చెల్లించాలని సదరు వెంచర్ ఆఫీస్ దగ్గర రియల్ వ్యాపారులతో గొడవకు దిగినట్లు తెలిసింది, అదేవిధంగా తాండ్ర శివారులో గల సింగపూర్ కాలనీ సిక్స్ సర్వేనెంబర్ 342, 343, 344, 345, 346 గల వెంచర్ అక్రమ వెంచరని ఆరోపణలు ఉన్నాయి, అధికారులు, రాజకీయ నాయకులు అండదండలతో జీపి కి ఇవ్వాల్సిన 10% భూమిని కూడా ప్లాట్లుగా చేసి విక్రయించారని సమాచారం, ఇంత తతంగం జరుగుతున్న అధికారులు నిమ్మకు నిరత్తినట్లు వ్యవహరించడం పట్ల పరోక్షంగా అక్రమ వెంచర్లకు సహకరించారా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి, కొందరు అధికారులు సాకులు చెబుతూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు, అక్రమ వెంచర్లపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## బార్అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులను సన్మానించిన ప్రజాసంఘాల నాయకులు

### - హ్యాట్రిక్ బార్ అధ్యక్షుడుగా దామోదర్ గౌడ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కోర్టులో గురువారము జరిగిన బార్ అసోషియేషన్ ఎన్నికలలో గెలిపొందిన నారాయణపేట జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా దామోదర్ గౌడ్ , కార్యదర్శిగా చెన్నారెడ్డి లకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్వీట్స్ తినిపించి విజయోత్సవశుభాకాంక్షలు తెలిపారు

## నిజాయితీకి, క్రిమినల్‌కు జరుగుతున్న ఎన్నిక

- జీవన్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించి సీఎం కు కానుకగా ఇస్తాం
- బీఆర్ఎస్‌కు ప్రజాప్రతినిధులు మరోసారి కర్రు కాల్చి వాత పెట్టబోతున్నారు
- 85 శాతం ఓట్ల భారీ మెజార్టీతో గెలవబోతున్నాం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు నిజాయితీ గల జీవన్ రెడ్డికి, క్రిమినల్ చరిత్ర కలిగిన నవీన్ కుమార్ రెడ్డికి జరుగుతున్న ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి 80 నుండి 85 శాతం ఓట్ల భారీ మెజార్టీతో గెలువబోతున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం వనపర్తిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ స్థానాన్ని భారీ మెజార్టీతో గెలిపించుకుని సీఎం కు కానుకగా ఇస్తామని మేఘారెడ్డి పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టి ఇంటికి పంపారని, ఈ ఎన్నికల్లో కూడా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్ పార్టీకి మరోసారి బుద్ధి చెప్పబోతున్నారని మేఘారెడ్డి తెలిపారు. జీవన్ రెడ్డి పారిశ్రామిక వేత్తగా అందరి కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా ఎన్నో సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ సేవలు చేస్తు నిజాయితీగా సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.

## ఉపాధి సొమ్మును ఊడ్చేస్తున్నరు

(మొదటిపేజీ తరువాయి)

దగ్గరికి ఏపీవో సురేష్ వెళ్లి అక్కడ మస్టర్లను లెక్కించి సంతకాలు చేసి వచ్చారు. ఆ మరుసటి రోజే అధికారి సంతకం చేసిన కాగితాలను తొలగించేసి ఫీల్డ్ అసిస్టెంట్ ఏపీవో సంతకాన్ని ఫోర్జరీ చేసి కార్యాలయానికి పంపినట్లు ఎంపీడీవో తెలిపారు. ఏపీవో ఫిర్యాదుతో గ్రామంలో విచారణ చేసి, విచారణ నివేదికను జేసీ కి పంపినట్లు ఆమె తెలిపారు. ఏపీవో ఫిర్యాదుతో ఫీల్డ్ అసిస్టెంట్‌ను మండల పరిషత్ కార్యాలయానికి పిలిపించి విచారించినట్లు ఎంపీడీవో తెలిపారు. అతనికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. ఈ వ్యవహారం జరిగి రోజులు గడుస్తున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించలేదు. ఓ వైపు ప్రధానంగా మండలంలో పలు గ్రామాల్లో ఈ అవినీతి వ్యవహారం తారాస్థాయికి చేరినట్లు తెలుస్తుంది. ఓ సంఘాన్ని ఏర్పాటు చేసుకుని మరి అక్రమ వ్యవహారాల చిట్టా పై చర్చిస్తున్నట్లు కూడా తెలుస్తుంది. పక్కా ప్రణాళికతో అక్రమ వ్యవహారానికి పాల్పడి వాటి నుంచి ఎలా తప్పించుకోవాలని కూడా ఉపాధి హామీలోని కొందరు అధికారులు క్షేత్రస్థాయిలో పని చేసే వారికి సలహాలు ఇస్తున్నట్లు తెలుస్తుంది. ఉపాధి హామీ పథకంలో నిర్మించే షెడ్ల నిర్మాణాలకు కూడా కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు డబ్బులు వసూలు చేసినట్లు పక్కా ఆధారాలు కూడా గతంలో పని చేసిన ఎంపీడీవోకు ఇచ్చినప్పటికీ కూడా నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆయా గ్రామాల్లో బెల్ట్ షాపుల యజమానులు ఉపాధి హామీ పనులకు రాకున్నప్పటికీ వారికి మస్టర్లు వేసి వారితో డబ్బులు బదులు మద్యం తీసుకుంటున్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్లపై ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారి భార్యలకు కూడా మస్టర్లు వేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. హైదరాబాద్ లో ఉంటూ ప్రైవేటు ఉద్యోగాలు , కూలీ పనులు చేసుకుంటున్న వారి పేరుతో సింగిల్ జాబ్ కార్డులు సృష్టించి వారి పేర్లకు మస్టర్లు (అటెండెన్స్ ) వేస్తు వారితో డబ్బులు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. గతంలో సామాజిక తనిఖీలలో భాగంగా అక్రమాలు చేసిన ఫీల్డ్ అసిస్టెంట్లపై కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా వారిని ప్రోత్సహించినట్లుగా అధికారుల వ్యవహారం ఉండడంతో మూడు పువ్వులు, ఆరు కాయలుగా ఉపాధి హామీలో అవినీతి వ్యవహారం జరుగుతుంది.

## పోలింగ్ ప్రశాంతం

(మొదటిపేజీ తరువాయి)





కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు. మహబూబ్‌నగర్‌లో 245 మంది, వనపర్తిలో 218, గద్వాలలో 225, కొల్లాపూర్‌లో 67, అచ్చంపేటలో 79, కల్వకుర్తిలో 72, షాద్‌నగర్‌లో 171 చొప్పున ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్‌లో 101కి గాను 100 మంది ఓటు వేశారు. నారాయణపేటలో 205 మందికి గాను 204 మంది ఓటు వేశారు. జిల్లావ్యాప్తంగా 14 మంది ఎమ్మెల్యేలు, 2 ఎంపిలు, 6 ఎమ్మెల్సీలు ఓటు వేశారు. బిఆర్ఎస్‌కు ఎక్కువ మంది ఓటర్లు ఉండటంతో ఆ పార్టీ గెలుపు ధీమాలో ఉంది. మరోపక్క కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున్న బిఆర్ఎస్ నుండి క్రాస్‌ఓటింగ్ పై కాంగ్రెస్‌లో ఆశలు రెకెత్తిస్తునాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటేసిన వాకిటి శ్రీహరి



**మక్తల్,మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోలింగ్‌లో మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయనతోపాటు నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ వనజా ఆంజనేయులు గౌడ్ తదితరులు ఓటేశారు. కసిరెడ్డి నారాయణ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయగా తిరిగి ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నుంచి మన్నె జీవన్ రెడ్డి, బీఆర్ ఎస్ నుంచి నవీన్ కుమార్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో ఉండగా 1439 మంది ఓటర్లు ఉండగా 1437 మంది ఓటేశారు. మే 2వ తేదీన ఫలితం తేలనుంది

## ప్రశాంతంగా ముగిసిన శాసన మండలి ఉప ఎన్నికల పోలింగ్







**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి బి.యం.సంతోష్ తెలియజేశారు. గురువారం గద్వాల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం (ఎం.పి.డి. ఓ) లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రములో 225 మంది స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు తమ ఓటు ఎ ా క ు ్ న ు వినియోగించుకున్నారు. ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ ఉదయం 8:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించడం జరిగిందని, పోలింగ్ కేంద్రంలో ఉదయం 10:00 గంటల వరకు 30.22 % పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 12:00 గంటలకు 43.11 % , 2:00 గంటలకు 93.33% సాయంత్రం 4:00 గంటల వరకు 100 శాతం పోలింగ్ అయినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ సరళిని జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు పరిశీలించారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL CUM WOMEN COURT CUM IV ADDITIONAL DISTRICT JUDGE AT MAHABUBNAGAR

O.P.No. 312 of 2023

Between :
Arukali Chennaiah
...Petitioner
And
Mohammed Fayaz and others
...Respondents

NOTICE

To
1. Mohammed Fayaz, S/o Mohammed Basheer, aged about 32 years, Occupation: Driver of Ashok Leyland vehicle bearing No. TS-06-UD-5316, R/o H.No.6-8, Koukuntla Village of Devarakadra mandal, Mahabubnagar District,
2. S.F. Agencies, represented by Sri Mohd. Sajid Ali, S/o Not known, aged major, Occupation : Owner of the Ashok Leyland Vehicle bearing No.TS-06-UD-5316, R/o H.No.1-4-127/A, Arabgalli, Newtown, Mahabub nagar town and district.
...Respondent No.1&2

Take notice that the above O.P.filed for compensation under section 166 of M.V. Act, 1988 against you and others and it is posted on 12-04-2024 for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Court on 12-04-2024 at 10-30 AM the petition will be decided ex-parte.

"By the order of the Court"
M.CHENNAIAH GOUD,
Advocate, H.No.1-6-43/3/A,
Station Road, Mahabubnagar.
Cell No: 9848895428

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని బంగారం గడ్డ కాలనీలో కొంకలి చెన్నమ్మ (57) మృతి చెందడంతో ఆ కుటుంబానికి మండల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న, ఉపాధ్యక్షుడు నాగశేష్ యాదవ్, యూత్ అధ్యక్షుడు ఎండి బాల పీరు ,మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య, వార్డు సభ్యుడు వెంకటయ్య, బుచ్చన్న నాయక్, ఉప్పరి యాదగిరి ,మెకానిక్ శంకర్, మేస్త్రి శివ, కొంకలి కృష్ణయ్య, శ్రీరాములు, తెలుగు బాలయ్య, పర్వతాలు, తదితరులున్నారు

## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఆర్ రఘురామిరెడ్డి

### - ప్రధాన కార్యదర్శిగా కొండాపూర్ షఫీ



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాలబార్అసోసియేషన్ అధ్యక్షులుగా ఆర్ రఘురామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎండి ఖాజా మైనుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా కొండాపూర్ షఫీవుల్లా, కోశాధికారిగా కె ఆనంద్ రావు, జాయింట్ సెక్రెటరీగా డీకే రాజు, స్పోర్ట్స్ సెక్రెటరీగా ఇ సురేష్ గౌడ్, లైబ్రరీ సెక్రటరీగా టి రామకృష్ణ, మహిళ ప్రతినిధిగా డి.వరలక్ష్మి దేవిల తోపాటు కార్యనిర్వాహక సభ్యులుగా సి నారాయణ రెడ్డి, కె దామోదర్, బి ప్రభాకర్, డి వెంట్రామి రెడ్డి, బి నర్సింహులు, శ్రీనిత పూజారి, మహమ్మద్ సీరాజ్ అహ్మద్‌లు ఎంపికయ్యారు వీరిలో అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికల్లో ఆర్ రఘురామి రెడ్డి 26 ఓట్ల మెజారిటీతో విజయ్ మోహన్ రెడ్డిపై, ప్రధాన కార్యదర్శి స్థానానికి జరిగిన ఎన్నికల్లో కొండాపూర్ షఫీవుల్లా జయసింహ రెడ్డిపై 13ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మిగతాఅభ్యర్థులంతా ఏకగ్రీవంగా ఎన్నికైయారు.

## భూమి చుట్టూ ఉండే రాతి కడీలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కిష్టంపల్లి గ్రామానికి చెందిన చిర్ర కృష్ణయ్య అనే రైతు పొలం చుట్టూ ఉండే రాతికడీలను దౌర్జన్యంగా ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించారు. మరికల్ గ్రామ శివారులో ఉన్న 444 సర్వే నంబర్ లో ఉన్న ఎకరం పొలం చుట్టూ ఉన్న రాతి కడీలను మరికల్ గ్రామానికి చెందిన వ్యక్తులు కృష్ణయ్య చెన్నయ్య వెంకటయ్యలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అభిషేక్ రెడ్డి తెలిపారు.

## మునన్నూర్‌లో అయుష్మన్ భారత్ కార్డుల నమోదును పరిశీలన

### - రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డా.అమర్ సింగ్ నాయక్



**అమ్రాబాద్ మేజర్ న్యూస్:** అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గ్రామంలో నేడు తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డా. అమర్ సింగ్ నాయక్ వైద్య సిబ్బంది, ఏ.ఎన్.ఏం.లు అయుష్మాన్ భారత్ కార్డుల నమోదును అడిగి తెలుసుకున్నారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరినీ అయిష్మాన్ భారత్ పోర్టల్ లో నమోదు చేయలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖా అధికారి డా కె సుధాకర్ లాల్, ప్రోగ్రాం అధికారి డా. ప్రదీప్, స్థానిక వైద్య అధికారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# లోన్ ఆప్స్ ద్వారా అప్పు.. మీ ప్రాణాలకు ముప్పు

### - సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు, తస్మాత్ జాగ్రత్త : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సైబర్ నేరగాళ్ళు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతము అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అవి అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టకండి ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోకండి, మీరు పెట్టుబడి పెట్టండి మరియు మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అదిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోసపూరితమైనదని గ్రహించండి. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి అది సైబర్ మోసం అని గ్రహించండి. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మరియు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి మరియు 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు . లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు.లేదా డయల్ 100 కి కాల్ చేయాలి లేదంటే **NCRP** పోర్టల్ **www.cybercrime.gov.in** లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణం స్పందిస్తారు అని, మీకు తెలియని నెంబర్ నుంచి వాట్సాప్‌లో కానీ ఇంస్టాగ్రామ్‌లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటోలను న్యూడ్ ఫోటోలుగా మార్ఫింగ్ చేసిమీ బంధువులకి ఫోన్ చేస్తాము, ఫోటోలు పంపిస్తాం, యుట్యూబ్‌లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్ర మత్తంగా ఉండడం అవశ్యకం అని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. ప్రజలు మీరు జాగ్రత్తగా ఉండండి తోటి వారిని సైబర్ నేరాల బారిన పడకుండా వారికి అవగాహన కల్పించండి అని ఎస్పి కోరారు.

# కీటక జనిత వ్యాధులపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలి

### - అడిషనల్ డైరెక్టర్ డా.అమర్ సింగ్ నాయక్






**నాగర్‌కర్నూలు: మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కీటక జనిత వ్యాధులపై జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు మరియు సూపర్వైజర్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మలేరియా అడిషనల్ డైరెక్టర్ డా.అమర్ సింగ్ హాజరై.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని, వైద్య అధికారులకు పర్యవేక్షణా సిబ్బందికి సూచించారు దోమ కాటు వలన డేంగీ, మలేరియా, ఫైలేరియా, చికెన్ గునియా లాంటి ఎన్నో వ్యాధులు ప్రబులుతున్నాయని, వాటిని నిర్మూలించేందుకు ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణకు ముఖ్యంగా దోమలు పుట్టకుండా చూడాలని, ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, ఇంటి పరిసరాలలో నీటి నిల్వలేకుండా చూడాలని, వారానికిఒక్కరోజు డ్రై పాటించాలని, ప్రజలకు విస్తృతంగా అవగహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్, డిప్యూటి డైరెక్టర్ వెంకటేశ్, ఎంటమాలజిస్ట్ సైదులు, డిప్యూటి డి.ఎమ్.ఎచ్. ఓ. డా. వెంకట్ దాస్, డా. బీమా నాయక్, ప్రోగ్రాం అధికారులు డా. రవి కుమార్ నాయక్, జిల్లా మలేరియా అధికారి డా. తార సింగ్,డా. ప్రదీప్ ,అసిస్టెంట్ మలేరియా అధికారి అర్. శ్రీనివాసులు, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, పర్యవేక్షణా అధికారులు పాల్గొన్నారు

# మార్కెట్ యార్డ్‌లో వసతులు లేక రైతుల ఇబ్బందులు





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు కనీస మౌలిక వసతులు కూడా మార్కెట్ అధికారులు కల్పించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గురువారం మార్కెట్ యార్డుకు వచ్చిన రైతులు త్రాగడానికి నీటి వసతి కూడా కల్పించకపోవడం, కాలి డబ్బాలే దర్శనం ఇవ్వడంతో అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు, వాటర్ లేక వాటర్ బాటిల్స్ కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది, అధికారులు సమయపాలన పాటించకపోవడమే కాకుండా తమ ఇష్టం వచ్చినట్లు విధులకు హాజరవుతూ రైతుల పక్షాన కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారు, మార్కెట్ యార్డు కు వచ్చిన మహిళలకు మూత్రశాల లేక ఇబ్బందులు గురికావాల్సి వస్తుంది, విశ్రాంతి భవనం జాడ లేకుండా పోయింది, మార్కెట్ యార్డ్ లో ఉన్న వే బ్రిడ్జి, డ్రింకింగ్ వాటర్ కోసం ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ మరమ్మత్తులు చేయక నిరుపయోగంగా మారాయి, మార్కెట్ యార్డ్‌లో దిష్టిబొమ్మల దర్శనమిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం, మార్కెట్‌యార్డ్‌కు లక్షల్లో ఆదాయం వస్తున్నప్పటికీ రైతులకు కనీస వసతులు కల్పించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కల్వకుర్తి మార్కెట్ యార్డ్ పై దృష్టి సారించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

## ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టిన వ్యక్తికి 14రోజుల రిమాండ్

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి అప్పన్న అనే వ్యక్తి యొక్క ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టిన వ్యక్తికి 14రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై అభిషేక్ రెడ్డి తెలిపారు.గత కొన్ని రోజుల క్రితం అర్ధ రాత్రి అప్పన్న తన ఇంటిముందు ద్విచక్ర వాహనాన్ని పెట్టి నిద్రిస్తున్న సమయంలో నిప్పంటుకుని కాలిపోయిన సందర్భంగా పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి అదే గ్రామానికి నిందితుడు వడ్డే వినోద్ కుమార్ ను పట్టుకొని కేసు నమోదు చేసి 14 రోజుల రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై అభిషేక్ రెడ్డి తెలిపారు.

## పలు వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్,మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం జరిగిన పలు వివాహాది శుభకార్యాల్లో మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. మఖ్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడి వెంకటేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ సోదరుడి వివాహానికి ఎమ్మెల్యే వాకిటిశ్రీహరితో పాటు నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. దీంతోపాటు పగిడిమర్రి, ఇతర ప్రాంతాల్లో జరిగిన శుభ కార్యాలకు సైతం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

## చలి వెంద్రం ప్రారంభించిన తహసిల్దార్ లక్ష్మీదేవి



**రేవల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గురువారం రోజు తహసిల్దార్ కార్యాలయం దగ్గర ఎమ్మార్వో లక్ష్మీదేవి మరియు ఆర్ఐ శేఖర్ వేసవి తీవ్రత నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.తహసిల్దార్ లక్ష్మీదేవి మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రజలు తమ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే వారికి అనుకూలంగా దాహార్తి తియర్చేవిధంగా, ఏవరు ఇబ్బంది పడకుండా అందరూ వినియోగించే విధంగా చలి వేంద్రం ఏర్పాటు చేసినట్టు చెప్పారు.

## బాధితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన బలిజ సునీత, అదేవిధంగా కల్వకుర్తికి చెందిన రమేష్ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం విషయం తెలుసుకున్న ఉప్పల చాటబుల్ ట్రస్ట్ అధినేత, తలకొండపల్లి జెడ్పీటిసి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సమకూర్చిన 6వేల రూపాయలను ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు ఇరు కుటుంబ సభ్యులకు మూడు వేల చొప్పున అందజేశారు, నియోజవర్గ పేద ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆపద్బాంధవుడుల ఉప్పల వెంకటేష్ ఆదుకుంటున్నారని మిత్ర మండలి సభ్యులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వట్టేపు కిషోర్, డొక్కా లింగం, తిరుపతయ్య, డొక్కా మల్లేష్, ,వట్టేపు గణేష్, పెరుమాళ్ళ రమేష్, బుడుమ పాండు, నాగరాజు, ఆంజనేయులు, ఈశ్వర్, రామస్వామి తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి బయో పెస్ట్ కార్యశాలలో పోస్ట్ ప్రదర్శన క్విజ్ పోటీల నిర్వహణ




**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్సెస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జీవవైవిద్య పరిరక్షణ మరియు మానవ జీవితంపై దాని ప్రభావం అనే అంశంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ హిరోజీరావు బోన్లే హాజరై మాట్లాడుతూ, భూమి ఆవిర్భావం జరిగినప్పటినుండి కాలుష్యం పెరగడం వలన జీవవైవిద్యంపై తీవ్ర ప్రభావం చూపింది. లైఫ్ అనగా ఎల్ ఐ ఎఫ్ఈకాదని ఎటిజిసి అనగా ఎడినిన్, థైమిన్, గావ్‌నిన్, సైటోసిన్ అనే రసాయన సమ్మేళనం ప్రతి జీవజాతికి ఇదే మూలం. బయోడైవర్సిటీని పరిరక్షించడం మానవులందరికీ ఎంతో ముఖ్యమని కాలుష్యాన్ని నివారించడం మొక్కల్ని పెంచడం అడవులను నరకకుండా నిరోధించడం వలన బయోడైవర్సిటీని కాపాడుకోవచ్చు అన్నారు. భూమిపైన అత్యంత తెలివైన జీవి మానవుడని కానీ మానవుని యొక్క స్వలాభాల కోసం పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నారు ప్రపంచంలో ప్రతి జీవికి బ్రతికే హక్కు ఉన్నదని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవులందరికీ ఉన్నదని అన్నారు. సరిస్రుపాల స్వర్ణ యుగంలో డైనోసార్లు అధికంగా నివసించేవని కానీ వివిధ రకాల కార్యకలాపాల వలన డైనోసార్లు కాలగర్భంలో కలిసిపోయాయని ఇదే పనిగా మానవుని విపరీత చేష్టల వల్ల పులులు సింహాలు నశించి చివరకు మనం వాటిని చిత్రపటాల్లో చూడవలసి వస్తుంది. విద్యార్థులంతా ఎనిమల్ ప్లానెట్స్ నేషనల్ జూ జియోగ్రాఫిక్ ఛానల్ వంటి వాటిని టివి చానల్స్ ద్వారా కూడా జీవవైవిద్యంపై అవగాహన ఏర్పరచుకోవటం, ప్రభుత్వాలు జాతీయ పార్కులు జాతీయ ఉద్యానవనాలు ఏర్పాటు చేసినప్పటికీ వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవునిపై ఉంది అంటూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో శ్రీశైలం అడవుల్లో దేశంలోనే అతిపెద్ద టైగర్ రిజర్వు ప్రాజెక్టు ఉన్నదని దీనిలోకి విచ్చలవిడిగా టూరిజంను ప్రేరేపించడం వల్ల అక్కడి జీవజాతి నశిస్తుంది మానవుడు చివరకు పులులు సింహాల ను ఎనిమిషన్లో చూడవలసి వస్తుంది జీవా వైవిద్య పరిరక్షణలో భాగంగా ఔషధ మొక్కలైనా తులసి వెల్లుల్లి ఉల్లి కరివేపాకు వంటి వివిధ రకాల మొక్కలపై అవగాహన కల్పించారు వాతావరణంలోని మార్పులను బట్టి జీవజాతుల సంఖ్య మారుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ జీవవైవిద్యం అన్నది ఈ భూమ్మీద అందరికీ మేలు చేసేదే అయినా పేదలకు దీని అవసరం మరింత ఎక్కువ అని వనల్ల కొరత ఏర్పడిన సంపన్నులు భారీగా వెచ్చించి వాటిని సొంతం చేసుకోగలరు కానీ జీవన భృతి మనుగడ తదితరాల కోసం పేదలు పర్యావరణం మీద , జీవా వైవిధ్యం మీదే ఎక్కువగా ఆధారపడతారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోస్టర్ ప్రదర్శన క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు పోస్టర్ ప్రదర్శనలో జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ప్రథమ బహుమతి వెంకటేష్ ద్వితీయ బహుమతి ఎన్టీఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన జి రేవతి క్విజ్ పోటీలలో ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన మీనాక్షి వైష్ణవి ప్రథమ బహుమతులు ద్వితీయ బహుమతులుగా ఎన్టీఆర్ పీజీ కళాశాలకు చెందిన వసంత శృతి చంద్ర తృతీయ బహుమతులుగా జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఆమని వరలక్ష్మి, ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. పోస్టర్ ప్రదర్శన జడ్జెస్ గా డాక్టర్ టి విజయలక్ష్మి, సురయ్య జబీన్ ,లక్ష్మీనరసింహారావు క్విజ్ మాస్టర్ గా డాక్టర్ కే సుధీర్, లైఫ్ సైన్సెస్ అధ్యాపకులు, విద్యార్థులు బయోఫెస్టులో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి విజయం ఖాయం

### - జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత






**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఉమ్మడి మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా స్థానిక జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మరియు మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్‌తో కలిసి కౌన్సిలర్లు,ఎంపిటిసిలు జెడ్పి కార్యాలయం సమావేశం మందిరంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అనంతరం మీడియాతో సరితమ్మ మాట్లాడుతూ ఖచ్చితంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు ఖాయమని సరితమ్మ అన్నారు. జెడ్పిచైర్ పర్సన్ వెంట కౌన్సిలర్లు, ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

### - పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రుద్రసముద్రం రామలింగం



**మక్తల్,మేజర్ న్యూస్:** పాలమూరు పార్లమెంటులో ఉన్న యువత దేశ భవిష్యత్తుకు పునాది లాంటి వారు అని మూడు నియోజకవర్గ పరిధిలో నారాయణపేట దేవరకద్ర నియోజకవర్గ పరిధిలో బండర్ పల్లి మన్నెంకొండ అడ్డాకుల మహబూబ్‌నగర్‌పరిధిలో జడ్చర్ల పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా రామలింగం మాట్లాడుతూ రాబోవు రోజుల్లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించండి అని యువతను మేల్కొల్పే విధంగా ప్రచారం ప్రారంభించారు ఈ దేశంలో నిరుద్యోగం పోవాలంటే దేశంలో ఉన్న యువత అందరికీ ఉపాధి కల్పించాలని అన్నారు. మూడు నియోజకవర్గాల్లో ఉన్న యువత మొత్తం కూడా రాబోవు రోజుల్లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి అయిన నాకు మద్దతు ఇవ్వాలని ప్రధానంగా యువత రాజకీయాల్లోకి రావాలని రామలింగం అన్నారు.ఈ కార్యక్రమంలో నవీన్ వెంకటేష్ వీరేష్ రామ నాయక్ వెంకటరెడ్డి సలీం వీరేష్ రాజారామ్ మహేందర్ యాదవ్ వివేక్ నాయక్ ఉన్నారు.

## ఎమ్మెల్సీఎన్నికల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి చిట్టెం రామన్న



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** ఏమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం దామరగిద్ద మండల ఎంపీపీ జడ్పిటిసి వైస్ ఎంపీపీ ఎంపీటీసీలు ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా %దీ = ౮% పార్టీ అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి మక్తల్ మాజీ ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి పాల్గొనడం జరిగిందాని పార్టీ నాయకులు తెలిపారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన జిల్లెల్ల ఆదిత్య రెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో తెలుగు శంకరయ్య మృతి చెందారు. ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి ఆదేశాలతో ఆర్థిక సాయం అందించారు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వెంకటస్వామి ,సింగల్ వైండ్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు, తెలుగు మన్యం ,రామచంద్రయ్య, ముత్యాలు ,లోకేష్ నాయుడు, దశరథ తెలుగు ఆంజనేయులు , సురేష్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## పేట జిల్లా బార్ అసోసియేషన్ కోశాధికారిగా ఆడెం శ్రీనివాస్



**మక్తల్,మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా బార్ అసోసియేషన్ కోశాధికారిగా మఖ్తల్ వాసి ఆడెం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కోశాధికారిగా ఆడెం శ్రీనివాస్ ను సభ్యులందరూ సమిష్టిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆడెం శ్రీనివాస్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఇటు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దామోదర్ గౌడ్ , ప్రధాన కార్యదర్శిగా చెన్నారెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పలువురు శాలువా కప్పి సత్కరించి, అభినందనలు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండల పరిధిలోని దేవుని గుట్ట తండాలో జరిగిన మాజీ ఎంపీటీసీ లక్ష్మీ లక్ష్మణ్ నాయక్ కూతురు పెళ్లికి మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గురువారం హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాములు నాయక్, మాజీ ఎంపిటిసి రవి నాయక్, యూత్ ప్రెసిడెంట్ బాబు నాయక్, మండల నాయకులు శంకర్ నాయక్, మోహన్ నాయక్, పాల్గొన్నారు.

# మాదే విజయం...

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి - ఎంపిటిసిల ఆత్మ గౌరవానికి భరోసా కల్పిస్తాం
### - ఫోన్ ట్యాపింగ్‌లతో భయబ్రాంతులకు గురి చేసిండ్రు
### - అన్ని వ్యవస్థలను విద్వంసం చేశారు, పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేయబోయారు...
### - రాజ్యాంగం ఇచ్చిన హక్కునే తుంగలో తొక్కారు



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంపిటిసి లను కనీసం మనుషులుగా కూడా గౌరవించలేదని, వారు ప్రజలచేత ఎన్నుకున్న నాయకులు అన్న విషయాన్ని కూడా గుర్తించలేని స్థితిలో వారు ఇన్నాళ్లు ఉన్నారని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ సభలో స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని, స్థానిక సంస్థలను పటిష్టంగా తయారు చేసినప్పుడే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందరికీ అందుతాయని, స్థానిక సంస్థల బలోపేతానికి కృతనిశ్చయంతో ఉన్నాం అని మహబూబ్ నగర్ బహిరంగ సభలో స్పష్టం చేశారని ఆయన గుర్తు చేశారు. ఎంపిటిసిలు కేవలం ప్రజల చేత ఎన్నుకోబడిన వారిగా మాత్రమే గుర్తింపు ఉందని వారు ప్రజలకు ఏవిధమైన సంక్షేమ ఫలాలు అందించలేని దుర్లభమైన స్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఎంపిటిసిల ఆత్మగౌరవం పెంపొందించే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరు ఇప్పుడు స్వేచ్ఛను కోరుకుంటున్నారు అని, అందుకే మేము ప్రజాస్వామ్య పద్దతిలో మా అభ్యర్థి జీవన్ రెడ్డి కి ఓటు వేయాలని అభ్యర్థించాం అని, రాష్ట్ర ఎంపిటిసి అధ్యక్షుడు సైతం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడిన తర్వాత, ఎంపిటిసిల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కృషి చేస్తాం అని వారికి ముఖ్యమంత్రి ఇచ్చిన భరోసాతో వారు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం వేసిన నామినేషన్‌ను ఉపసంహరణ చేసుకున్నారని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 మంది ఎమ్మెల్యేలం ఎవరము క్యాంపు రాజకీయాలు చేయలేదని, ప్రజాసమస్యలను పరిష్కరించే ప్రయత్నంలో ఉన్నామని, కానీదేశంలో చక్రం తిప్పుతామని, కాబోయే ముఖ్యమంత్రి అంటూ ప్రచారాలు నిర్వహించుకున్న కల్వకుంట్ల వారసుడు ఇప్పుడు కేవలం ఒక్క ఎమ్మెల్సీ సీటు కోసం దిగజారుడు రాజకీయాలకు చేస్తూ గోవాలో ఎంపిటిసి సభ్యులతో కలిసి జల్సాలు చేస్తున్నారని ఆయన అక్కడ ప్రవర్తన చూసి జుగుప్సాకరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఎంత ప్రయత్నించినా ఫలితం మా వైపే ఉందని 80 శాతం ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. వ్యాపారులను, రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకుని ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను సైతం ధ్వంసం చేసి నిస్సిగ్గుగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, పోలీసు వ్యవస్థ ను సైతం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారు అని ఆయన మండిపడ్డారు. అందుకే ఇప్పుడు అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛను కోరుకుంటున్నారు అని, స్వచ్ఛందంగా వచ్చి కాంగ్రెస్‌కు అండగా ఎంపిటిసిలు నిలుస్తున్నారు అని ఆయన తెలిపారు.

# వనపర్తి జిల్లాలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

### - 100 శాతం పోలింగ్ నమోదు - ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి
### - మున్సిపల్ చైర్మన్లు, ఎంపీపీ, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు









**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం గురువారం వనపర్తి జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. వనపర్తి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ బూత్ పరిధిలోని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, ఆయా మండలాల్లోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు , మున్సిపల్ కౌన్సిలర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 218 మంది ఓటర్లకు గాను 218 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవడంతో 100 శాతం పోలింగ్ నమోదయినట్లు అధికారులు తెలిపారు. ఇందులో 99 మంది పురుషులు కాగా, 119 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

# టెట్ ఫీజులు తగ్గించాలి - ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జగదీష్

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** టెట్ ఫీజులు తగ్గించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ఏబీవీపీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నోటిఫికేషన్ విడుదల చేయడానికి ఏబీవీపీ స్వాగతిస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న నిరుద్యోగులకు తీపి కబురుగా టెట్ నోటిఫికేషన్ భావిస్తున్న నిరుద్యోగ యువతకు, వారిపై పరీక్ష ఫీజుల మోత మోపడాన్ని ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. అనేకమంది పేద మధ్యతరగతి గ్రామీణ యువత కోచింగ్ సెంటర్ల చుట్టు తిరిగి ఆర్థికంగా చితికిపోయారని, నిరుద్యోగులపై గతంలో కంటే 4 రెట్లు అధికంగా పరీక్ష ఫీజు మోపడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. గతంలో తీసుకున్న ఫీజునే కొనసాగించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల నిరుద్యోగులచే పెద్ద ఎత్తున ఉద్యమించి ఫీజులు తగ్గించేలా ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు బాలకృష్ణ, కేదారనాథ్, వంశీ, రమ్య, ప్రత్యుష తదితరులు పాల్గొన్నారు.



# బుద్ధారం చెక్ పోస్ట్ దగ్గర 1,50,000 నగదు పట్టివేత




**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయం చెక్ పోస్ట్ దగ్గర 1,50,000 పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్పై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి బుద్ధారం చెక్ పోస్ట్ దగ్గర వాహనాల తనిఖీ చేస్తున్న గా హైదరాబాద్ రామకోటి కి చెందిన వ్యాపారవేత్త విరసత్ అలీ ఎలాంటి ఆధారాలు లేకుండా 1,50,000 తీసుకొస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్పై తెలిపారు

# సరితమ్మ చేతులమీదుగా ఎక్స్‌యువి 700 కారు ఓపెన్



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణ మాజీ కౌన్సిలర్ జయలక్ష్మి నాగేందర్ యాదవ్ ఎక్స్ యు వి 700 నూతన వాహనాన్ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిపాటి వెంకటేష్, భాస్కర్ యాదవ్,శ్రీనివాస్ గౌడ్, నరసింహ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నిరుపేద అమ్మాయి పెళ్లికి పుస్తె మెట్టెలు అందజేసిన జీకేఆర్ ఫౌండేషన్




**దేవరకద్ర మేజర్ న్యూస్:** దేవరకద్ర మండలం అడవి అజిలాపురం గ్రామంలోని ఆర్థికంగా వెనుకబడి ఉన్న నిరుపేద కుటుంబానికి చెందిన గొల్ల పాలమూరి ఉదండి ధర్మపత్ని సత్యమ్మ గార్ల ఏకైక పుత్రిక హారిక వివాహ సందర్భంగా అడవి అజిలాపురం గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు అందరూ కలిసి ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ ఎంతోమందికి అండగా నిలబడి మీకు ఏ కష్టం వచ్చినా నేనున్నా అని ధైర్యం కల్పించి అండగా నిలబడి మనోధైర్యాన్ని కల్పించి ఎన్నో సహాయ కార్యక్రమాలు చేస్తున్నటువంటి జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ గారిని పెళ్లికి సహాయం కోరగా వారు అడిగిన వెంటనే ఏమీ ఆలోచించకుండా పెద్ద మనసుతో తక్షణమే సానుకూలంగా స్పందించి దేవరకద్ర నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి గారి ఆదేశానుసారం తనవంతు సహాయంగా కోన రాజశేఖర్ ధర్మపత్ని నవ్య దంపతులు పుస్తే మెట్టెలు పెళ్లి బట్టలు జీకే ఆర్ ఫౌండేషన్ తరపున కానుకగా ఇచ్చి పెళ్లికూతురు హారికను నిండు నూరేళ్లు పిల్లాపాపలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని నిండు మనసుతో ఆశీర్వదించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ పార్టీ అధ్యక్షుడు గుడె చిన్నయ్య కోయిల్ సాగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్ రాజు కమ్మరి విష్ణు చారి జగన్నాథ్ రెడ్డి చిన్న రాజమూర్ వన్నడ రాజు ఎర్రగొల్ల గోపాల్ రామచంద్రయ్య యాదవ్ హరిజన్ జట్టి .టైలర్ రాజు ఈద నర్సింహులు రాజేష్ కుమ్మరి కేశవులు గొల్ల ఆంజనేయులు మాదేని ఆంజనేయులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై వర్క్ షాప్

## -పర్యావరణ పరిరక్షణ ద్వారానే ఉజ్వలమైన భవిష్యత్తు -పర్యావరణ పరిరక్షణయే విద్యా లక్ష్యం




**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, పాలమూరు యూనివర్సిటీ విద్యా కళాశాల సంయుక్తంగా గురువారం పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన " నీటి అడుగుజాడలను తగ్గించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లను నివారించడంపై" జరిగిన వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సీనియర్ సోషల్ సైంటిస్ట్ డాక్టర్ డబ్ల్యు జి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయ విద్య ఒక అసాధారణ అవకాశమని, కావలసిన అభ్యసనా ఫలితాల ప్రకారం పాఠ్యప్రణాళికలను రూపొందించడం చాలా అవసరం అన్నారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అత్యంత జటిలమైన సమస్య అయినా పర్యావరణ కాలుష్య%శీ% ను రూపుమాపాలన్నారు. క్లీన్ క్యాంపస్లు ఆరోగ్యకరమైన క్యాంపస్ లు అని, నీటి వనరులలో నీరు ఉండాలని, మనం నీటిని తెలివిగా వినియోగించుకోవాలని, స్వల్పకాలిక, దీర్ఘకాలికంగా పర్యావరణం పై ప్రభావం చూపే వ్యవస్థలను రూపొందించడంలో విశ్వవిద్యాలయాలకు ఎక్కువ బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ కాలుష్యం కారణంగా అన్ని జీవులు బాధపడుతున్నాయి కావున పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి కోసం అదేవిధంగా మానవ జీవన ప్రమాణాలను పెంపొందించడానికి విద్యాస్థాయిలలో పర్యావరణ విద్యను తప్పనిసరి చేయాలన్నారు. రిసోర్స్ పర్సన్ శ్రీమతి జె పద్మ మాట్లాడుతూ, ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం విద్యార్థులు తరువాత ఉపాధ్యాయులుగా అనుభవ పూర్వక అభ్యసనా పద్ధతులు అభ్యసిస్తారని, భవిష్యత్తులో మంచి ఉపాధ్యాయులుగా రాణిస్తారని చెప్పారు. పర్యావరణ క్షీణతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బషీర్ అహ్మద్ ఈ వర్క్ షాప్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యాసంస్థలలో నీటి అడుగుజాడలను తగ్గించడం, సింగిల్ యూస్ ప్లాస్టిక్లను తొలగించడం వంటి విలువలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఈ వర్క్ షాప్ పర్యావరణ సవాళ్లను పరిష్కరించడానికి, నైపుణ్యాలను కలిగిన పర్యావరణ స్పృహ కలిగిన రాబోయే తరాన్ని పెంపొందించడానికి ఒక ముఖ్యమైన దశను సూచిస్తుందన్నారు. వర్క్ షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆదేర్ల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ నీటి పాదముద్రను తగ్గించడానికి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలించడానికి విద్యార్థులు వినూత్నమైన పాఠ్య ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పర్యావరణ సమతుల్యం కాపాడే అవసరమైన లైఫ్ స్కిల్స్ తో విద్యార్థులను సిద్ధం చేయాలని, విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించడానికి విద్యావేత్తలు తమ వంతు కృషి చేయాలని, పర్యావరణ విద్యను మరింత సందర్భోచితంగా చేయడానికి నూతన జాతీయ విద్యా విధానంలో పొందుపరిచిన స్వదేశీ పరిజ్ఞానం ద్వారా పర్యావరణ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. పర్యావరణ విద్య పాఠ్యాంశాలను రూపొందించడం చాలా అవసరమని ఈ సందర్భంగా అన్నారు. ఈ వర్క్ షాప్ లో కళాశాల హెడ్ డాక్టర్ జంగం విశ్వనాథం, డాక్టర్ ఆంజనేయులు, వినోద్ కుమార్, డాక్టర్ కే విజయలక్ష్మి, జయ నాయక్ వివిధ కళాశాలల నుండి ప్రిన్సిపల్స్ అధ్యాపకులు మరియు విద్యార్థులు 150 మంది పాల్గొన్నారు

# సజావుగా ముగిసిన న్యాయవాదుల సంఘం ఎన్నికలు

## - అధ్యక్షుడిగా ఏ సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రామ్నాథ్ గౌడ్



**పాలమూరు మేజర్‌న్యూస్ :** న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం సజావుగా ముగిసాయి. ఎన్నికల ప్రక్రియ ఉదయం పదిగంటల నుంచి మొదలై సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. ఈ ఓటింగ్ ప్రక్రియలో న్యాయవాదులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం వెలువరించిన ఫలితాల్లో తన సమీప ప్రత్యర్థి రవికుమార్ యాదవ్ పై ఏ సుదర్శన్ రెడ్డి అధ్యక్షుడిగా రామ్నాథ్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా తన సమీప ప్రత్యర్థులైన నరసింహారెడ్డి,లక్ష్మారెడ్డి లపై విజయం సాధించారు. కోశాధికారి పదవికి జరిగినపోటీలో తన సమీప అభ్యర్థి వెంకటరావు పై శివరాజ్ గెలుపొందారు . గెలుపొందిన సుదర్శన్ రెడ్డికి 235 ఓట్లు పోలవగా రవికుమార్ యాదవ్ కు 164 ఓట్లు పోలయ్యాయి. ప్రధాన కార్యదర్శి పోటీలో ఉన్నటువంటి రామ్నాథ్ గౌడ్ కు 207 ఓట్లు పోలవగా నరసింహారెడ్డికి 124,లక్ష్మారెడ్డికి 68 ఓట్లు పోలయ్యాయి.కోశాధికారి పోటీలో శివరాజ్ కు 217 ఓట్లు రాగా వెంకట్రావుకు 87 ఓట్లు పోలయ్యాయి. ఉపాధ్యక్షుడిగా శ్రీరామ్ గౌడ్ , సంయుక్త కార్యదర్శిగా కె నాగోజి, గ్రంథాలయ కార్యదర్శిగా కేస్ మల్లికార్జున్, కార్యవర్గ సభ్యులుగా కరుణకాంత్, ఇలియాస్ హుస్సేన్,నరేందర్ నాయక్,నరేష్ గౌడ్, రమేష్, సాహితీ శివానంద్, ఉత్తమ్ కుమార్, వినోద్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గెలుపొందిన వారిని న్యాయవాదుల సహకార సంఘం అధ్యక్షుడు ఆనందరావు, న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు చంద్రమౌళి,అనంతరెడ్డి మాజీ సహకార సంఘం అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, ఏ జి పి మనోహర్, ఏపీపీ బాలస్వామి మహిళా న్యాయవాదులు ఉమామహేశ్వరి, డబ్ల్యు రాధా ఇతర సీనియర్ జూనియర్ న్యాయవాదులు అభినందించారు. ఈ సందర్భంగా బానిసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. గెలుపొందిన వారిని శాలువాలు పూలమాలతో న్యాయవాదులు సన్మానించారు

# ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు ఖాయం : దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి







**దేవరకద్ర (కౌకుంట్ల )మేజర్ న్యూస్:** సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ %మీాజ% అభ్యర్థి %య%జీవన్ రెడ్డితో కలసి పోలింగ్ ఏజెంట్ల వద్ద ఎన్నికల సరళి అడిగి తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అనంతరం మీడియాతో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవబోతుందని, ఎమ్మెల్సీ ఎన్నికలే కాదు రాబోయే ఎంపీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవబోతుందని ధీమా వ్యక్తం చేసిన జిఎంఆర్. మహబూబ్ నగర్ పార్లమెంట్ లో కాంగ్రెస్ కు కనీసం పోటీ ఇచ్చే స్థితిలో బిజెపి లేదని, బిఆర్ఎస్ పార్టీకి డిపాసిట్ రాదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల కాదు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించబోతుందని, రాబోయే పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, మహబూబ్నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక శీతకాల శిబిరం విజయవంతం





**పాలమూరు మేజర్‌న్యూస్:** ఏడు రోజుల శీతాకాల ప్రత్యేక సమావేశం ముగింపు రోజున ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యన్.యస్.యస్ అధికారులు రాఘవేంద్ర రెడ్డి, స్వరూప ఆధ్వర్యంలో మహబూబ్నగర్ రూరల్ మండలంలోని హస్నాపూర్ గ్రామంలో చేపట్టిన చేపట్టిన శీతాకాల ప్రత్యేక శిబిరం గురువారం నాడు విజయవంతంగా ముగిసింది. గ్రామంలో చివరి రోజు ఉచిత రక్తదాన శిబిరం ను నిర్వహించారు. రక్తదాన శిబిరంలో 22 మంది రక్తదానం చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ గౌడ్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఈశ్వరయ్య విద్యార్థులను అభినందించి మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం, ఇంకుడు గుంతల అవసరం, రక్తదానం ప్రాధాన్యతలపై ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్సెస్ అధికారి స్వామి, కంట్రోలర్ డాక్టర్ పి.రాములు బాలరాజు, వీణ ఖదర్ వలీ, అధ్యాపకులు తిరుపతయ్య, సూర్య నారాయణ, మల్లికార్జున్, రాజేందర్ , హరిప్రసాద్ నర్సింహులు ,మల్లేష్ ,వేణుగోపాల్, సునీత,లక్ష్మీనారాయణ, చంద్ర శేఖర్, అరిపా జబిన్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## పెళ్లి ఇంట విషాదం





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల్ పరిధిలోని నాగసాని పల్లె గ్రామానికి చెందిన బొరెల్లి రాముడు పెద్ద కుమార్తె ను పానగల్ మండలం బుసిరెడ్డి పల్లీ గ్రామానికి చెందిన నాగేంద్రం కుమారుడు వెంకటేష్ తో ఈ నెల 28న నిశ్చయమైంది. ఈ వివాహ వేడుకలకై బుసిరెడ్డిపల్లి గ్రామానికి బంధుమిత్రులు బొలెరోలు వెళుతుండగా శ్రీరంగాపూర్ నాగరాల మార్గ మధ్యలో డ్రైవర్ నిర్లక్ష్యంతో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టడంతో అదే గ్రామానికి చెందిన ఎస్సీ ఆంజనేయులు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడడం జరిగింది. మరి కొందరు ప్రయాణికులు చెన్నమ్మ, సాయమ్మ, సాయి తేజ,చిన్న బిసన్న,చెన్నమ్మ, చిట్టెమ్మ, శంకరమ్మ గాయాల పాలయ్యారు. వారిని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ , శ్రీరంగాపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్ , వనపర్తి ఏరియా హాస్పిటల్ లో వారిని పరామర్శించారు. తగిలిన గాయాల నుంచి త్వరగా కోలుకుంటారని వాళ్లకు మనోధైర్యం చెప్పారు. డాక్టర్లకు మంచి ట్రీట్మెంట్ ఇవ్వాలని సూచించారు

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

**- జిల్లాలో పోలింగ్ 99.69 శాతం, - జిల్లాలో 319 ఓట్లకు గానూ 318 ఓట్లు పోలయ్యాయి,**

**- కలెక్టర్ పి. ఉదయ్ కుమార్**









**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** గురువారం నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట కొల్లాపూర్ కల్వకుర్తి నియోజకవర్గాల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 4 గంటల వరకు అర్హులైన ప్రజా ప్రతినిధి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా పోలింగ్ సమయం ముగిసే సమయానికి 319 ఓట్లకు గానూ 318 ఓట్లు పోలయ్యాయి,99.69% పోలింగ్ శాతం నమోదయిందని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. కొల్లాపూర్ 6 నెంబర్ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన 67 మంది ఓట్ల గాను 67 ఓట్లు 100% పోలయ్యాయి.నాగర్ కర్నూల్ 7 నెంబర్ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన 101 ఓట్ల గాను100 ఓట్లు 99.99% పోలయ్యాయి.అచ్చంపేట 8 నెంబర్ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన 79 ఓటర్లకు గాను ఓట్లు 79తో 100% పోలయ్యాయి.కల్వకుర్తి 9 నెంబర్ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన 72 ఓటర్లకు గాను72 ఓట్లు 100% పోలయ్యాయి. పోలింగ్ కేంద్రాల నుండి నేరుగా మహబూబ్ నగర్ రిసీవింగ్ కేంద్రానికి బ్యాలెట్ బాక్స్ లను పటిష్ట భద్రత మధ్య తరలించనున్నట్లు తెలిపారు.ఏప్రిల్ 2వ తేదీన మహబూబ్ నగర్ లో కౌంటింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. గురువారం ఉదయం 8 గంటల నుండి పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ కలెక్టరేట్ నుండి అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ పోలింగ్ సరళిని 4 పోలింగ్ కేంద్రాల అధికారులతో ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.అదనపు కలెక్టర్, ఎమ్మెల్సీ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి సీతారామారావు నాగర్ కర్నూల్ జడ్పీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేలా కృషి చేసిన అధికార యంత్రాంగానికి కలెక్టర్ ఉదయ్ కుమార్ అభినందనలు తెలిపారు.

## శాంతి నగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ







వడ్డేపల్లి మేజర్ న్యూస్ శాంతి నగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి గతం లో నమోదు అయిన కేసులను పరిశీలించిన జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రీతిరాజ్. గత సంవత్సరం నాన్ గ్రేవ్ కేసులలో %ఖ×% లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించి వారికి సంబంధించిన సాక్ష్యాధారాలను సేకరించి పక్బందీగా గా విచారణ పూర్తి చేసి ఫైనలైజ్ చేయలని అన్నారు. కోర్టు లలో చార్జిషీట్ వేసిన కేసులలో వెంటనే సిసినెంబర్ల పొందాలని అన్నారు. కేసులను చేదించడం లో మంచి ఎఫర్ట్స్ పెట్టాలని ఎస్సై నీ ఆదేశించారు. ప్రాపర్టీ కేసులలో ప్రత్యేక దృష్టి పెట్టాలని , పని చేయని సిసి కెమేరాలను వెంటనే పునరుద్ధరించాలని , కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని అన్నారు. మున్సిపాలిటీ లో కాలనీల స్థానికులతో మాట్లాడి ఎంట్రన్స్ దగ్గర సిసి కెమేరాలు ఏర్పాటు చేయించాలని అన్నారు . ఆయా కేసులలో ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్ పెండింగ్ లేకుండా చూడాలని, వెంటనే రిపోర్ట్స్ తెపించుకొని కోర్టు లో చార్జి షీట్ వేయాలని అన్నారు. గతం లో నమోదు అయిన కేసులు ఏ ఏ స్థాయిలో ఉన్నాయే తెలుసుకొని,విచారణ పెండింగ్ లో ఉండటానికి గల కారణాలను పరిశీలించి పలు సూచనలు చేశారు .పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. ప్రతి రోజు సిబ్బందికి స్టేషన్ లో రోల్ కాల్ నిర్వహించి వారి వారికి కేటాయించిన వీదుల పై బ్రీఫ్ చేయలని ఎస్సై కి సూచించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని, సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను, డయల్ -100, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదును ఆన్లైన్లో లో ఎంట్రీ చేసి తీసుకున్నా చర్యలను బాధితులకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని , ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని సూచించారు. (పిర్యాదుదారుల నుండి 13 పిర్యాదులు స్వీకరణ) వడ్డేపల్లి మండల ప్రజలకు ఈ రోజు అందుబాటులో ఉంటానని రెండు రోజుల క్రితం పత్రికా ప్రకటన ద్వారా ఎస్పీ గారు తెలియజేసినందున ఈ రోజు పోలీస్ స్టేషన్ కు వచ్చిన 13 మంది పిర్యాదు దారుల నుండి ఎస్పీ గారు పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారితో స్వయంగా మాట్లాడి అట్టి పిర్యాదుల వివరాలను తెలుసుకున్నారు. ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబందించి , చీటింగ్ , చీట్ ఫౌండ్స్ మోసాలు, భర్తల వేదింపులు, మిసింగ్ కేసులు, ప్లాట్ల కబ్జాలు , దౌర్జన్యంగా ఇతరుల ప్లాట్ లోకి వచ్చి బెదిరించుట పిర్యాదులు రాగ వచ్చిన ప్రతి పిర్యాదు పై పకడ్బందీగా విచారణ చేసి వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఎస్సై, సి. ఐ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ కె.సత్య నారాయణ శాంతి నగర్ సి.ఐ రత్నం శాంతి నగర్ ఎస్సై సంతోష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## వడదెబ్బకు ఉపాధి హామీ కూలి మృతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోలికే పాడు గ్రామానికి చెందిన గువ్వల బంగారమ్మ (44) వడ దెబ్బకు గురై మృతి చెందిందని భర్త గువ్వల స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరి ప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామాల చెందిన బంగారమ్మ 26వ తేదీ ఉపాధి హామీ పనికి వెళ్లగా తిమ్మాయకుండా దగ్గర పనిచేస్తుండగా 11 గంటల ప్రాంతంలో వడదెబ్బ గురై కడుపులో వికారము వాంతులు రావడంతో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందని పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ కె .సీతారామారావు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్కర్నూల్ కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల సమీపంలోని పైక భవనం ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ 7లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సరళినీ గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ కె.సీతారామరావు పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రంలోనికి ఓటు హక్కును ఉన్న వారిని మాత్రమే అనుమతించాలని, సెల్‌ఫోన్, పెన్ను ఇతర వస్తువులను పోలింగ్ కేంద్రంలోనికి అనుమతించకూడదని, పోలింగ్ అధికారులకు, పోలీసు అధికారులకు సూచనలు చేశారు. ఓటుహక్కు ను లివినియోగించు కున్న ప్రజాప్రతినిధులు జిల్లా కేంద్రంలో పైకాభవన్ లేఏర్పాటు చేసిన 7వపోలింగ్ కేంద్రంలో గురువారం స్దానిక యం, ఎల్.ఏ.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, యం,ఎల్,సి, కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, యం.పి.పోతుగంటి రాములు ఓటుహక్కు ను వినియోగించుకున్నారు

## ఎంఎల్సీ గెలుపు ధీమాలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని గురుకుంట గ్రామానికి చెందిన యువ నాయకులు యంజేఆర్ ట్రస్ట్ చైర్మన్ మన్నేజీవన్ రెడ్డి గెలుపు ధీమాలో ఉన్నానని మీడియా ద్వారా ధీమా వ్యక్తంచేశారు. గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యంపీటీసీలను, జడ్పీటీసీలను, పట్టించుకోవడంలో విఫలం కావడం వల్ల కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టే అవకాశం ఉంది అని తన గెలుపు ఖాయమని ఈ గెలుపు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కానుక అని అన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తహసిల్దార్ ఇబ్రహీం తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం లో 72 ఓట్ల గాను 72 ఓట్లు పోలింగ్ అయ్యాయని తహసిల్దార్ వెల్లడించారు, పోలింగ్ ను ఆర్డిఓ శ్రీను నాయక్ పర్యవేక్షించడం జరిగిందన్నారు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జున ఆధ్వర్యంలో ఎలాంటి అసంఘటిత ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టినట్టు వివరించారు, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, స్థానిక కౌన్సిలర్లతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు, ఆయన వెంట ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## వేరుశనగ గరిష్ట ధర 6810



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగ గరిష్ట ధర 6810, కనిష్ట ధర 4600, మోడల్ ధర 6410 ధర పలికిందని మార్కెట్ కార్యదర్శి భగవంతు గురువారం తెలిపారు. 73 మంది రైతులకు గాను 531 క్వింటాల వేరుశనగ బస్తాలను మార్కెట్ యార్డ్ కు తేవడం జరిగిందని కార్యదర్శి పేర్కొన్నారు.

# గెలుపు నాదే...



- మహబూబ్ నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం. నవీన్ కుమార్ రెడ్డి
- నమ్ముకున్న వాళ్ళందరూ నాకు అద్భుతంగా పని చేశారు
- 300 పైచిలుకు మెజార్టీతోనే గెలుస్తానని ధీమా

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేను నమ్ముకున్న వాళ్ళందరూ అద్భుతంగా పనిచేశారు. తమ ముందుంచిన లక్ష్యాన్ని అవలీలగా చేరుకోగలిగాం.. ఏప్రిల్ 2న ఎమ్మెల్సీ ఎన్నికల్లో చరిత్ర సృష్టించబోతున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో తన గెలుపుతో ఒక సందేశాన్ని ఇవ్వబోతున్నానని మహబూబ్ నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్ కుంట నవీన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో బీఆర్ఎస్ శ్రేణులు అందరూ కలిసికట్టుగా ఎంతో అద్భుతంగా పనిచేశారని అన్నారు. అన్ని ప్రాంతాల్లో తనకు స్పష్టమైన మెజారిటీ రాబోతుందని, దాదాపు 300 పై చిలుకు మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలవబోతున్నాం అంటూ ధీమా వ్యక్తంచేశారు. క్రాస్ ఓటింగ్ పై తనకు నమ్మకం లేదని అన్నారు. ప్రజా ప్రతినిధులు అనుకున్న ప్రకారం బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టబోతున్నారని అన్నారు. పాలమూరు జిల్లాలో తన గెలుపు ఒక సందేశాన్ని ఇవ్వబోతుందని చరిత్ర సృష్టిస్తానని అన్నారు. స్థానిక సంస్థల పట్ల తనకు పూర్తిగా అవగాహన ఉందని ఎన్నో విషయాలను స్థానిక ప్రజాప్రతినిధులతో పంచుకోవడం జరిగిందని అన్నారు. తాను ప్రచారంలో ఎక్కడకు వెళ్లినా ఎంతో ఆదరణ ఆప్యాయత లభించిందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరిగిన చిన్నచిన్న పొరపాటులను అధిగమిస్తూ ప్రతి ఒక్కరు ఎంతో సానుభూతిగా తన గెలుపు కోసం స్పందించారని, వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని నవీన్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల విజయభేరితో రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఒక దిక్సూచిగా బీఆర్ఎస్ గెలుపు ఉండబోతుందని నవీన్ రెడ్డి స్పష్టం చేశారు. తనపై ఎంతో విశ్వాసంతో ఎమ్మెల్సీ పోటికి అవకాశం కల్పించిన బిఆర్ఎస్ అధిష్టానానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు తదితరులకు అదేవిధంగా పార్టీలోని ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తను ఇప్పటివరకు ఓటమి ఎరుగలేదని అన్నారు. ఖచ్చితంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవబోతున్నానని అన్నారు..

## ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలి - మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్.** కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో ఉన్న భవనాలకు ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలని గురువారం మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు. నిర్మాణం చేసుకొని అసెస్మెంట్ చేయించుకోకుండా ఆస్తి పన్ను చెల్లించకుండా ఉన్న ఫంక్షన్ హాల్లు, రైస్ మిల్లులు, పెట్రోల్ పంపులు తదితర కమర్షియల్ భవనాలను పుర కమిషనర్ ఆశ్రిత్ కుమార్ సందర్శించి చర్యలు చేపట్టారు, కురుమిద్ద రోడ్డులో ఉన్న రాయల్ ఫంక్షన్ హాల్ కు అసెస్మెంట్ చేయించుకోనందున తాళం వేయడం జరిగిందని తెలిపారు, అసెస్మెంట్ చేయించుకోని భవనాలకు కార్యాలయమునకు డాక్యుమెంట్స్ సమర్పించి అసెస్మెంట్ చేయించుకొని వెంటనే ఆస్తి పన్ను చెల్లించాలని సూచించారు, బకాయిలు ఉన్న ఆస్తి పన్ను వెంటనే చెల్లించాలన్నారు, ఈనెల 31 వరకు 90 శాతం ఆస్తి పన్నుపై రాయితీ ఉందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఆస్తి పన్ను చెల్లించి మునిసిపల్ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ పేర్కొన్నారు, ఆయన వెంట మేనేజర్ రాజకుమారి, ఆర్ఐ చంద్రయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా మోహన్ కుమార్ యాదవ్




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా మోహన్ కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు. గురువారం న్యాయవాదుల సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల్లో న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు అయిందని ఎన్నికల అధికారులు జి.ఉత్తరయ్య, యం.రఘు, కె. ప్రవీణ్ కుమార్ తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా బాలనాగయ్య, మహిళ ప్రతినిధిగా శ్రీదేవి ఈ ఎన్నికల్లో గెలుపొందినట్లు తెలిపారు. అదే విధంగా ఉపాధ్యక్షులుగా కృష్ణయ్య, బ్రహ్మయ్య చారి, సహాయ కార్యదర్శిగా శంకర్, కోశాధికారిగా ఆంజనేయులు, క్రీడల అధికారిగా రామ్ దూళి, గ్రంథాలయ కార్యదర్శిగా కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులుగా రాజు, రియాజ్ అహ్మద్, త్రినాథ్, తిరుపతయ్య ,వేద వ్యాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఏప్రిల్ ఒకటవ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు.

## వేలకు రాని మార్కెట్ అధికారులు, సిబ్బంది



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులోని అధికారులు, సిబ్బంది వేలకు రాకపోవడమే కాకుండా తమకు ఇష్టం వచ్చినట్లు విధులకు హాజరవుతున్నారు. గురువారం కొందరు అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించకుండా, మమ్మల్ని ఎవరు ఏం చేస్తారు లే అన్న ధీమాతో వస్తున్నట్లు తెలిసింది, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు, ఆడింది ఆట పాడింది పాటగా అధికారులు, సిబ్బంది తీరు ఉందని చెప్పవచ్చు, ఇప్పటికైనా అధికారులు, సిబ్బంది, సమయపాలన పాటించి విధులకు హాజరై రైతులకు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి,
మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి,
రూరల్, టౌన్, కోస్గి టౌన్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757